

# ప్రచారంలో దూసుకెళ్తున్న వీఎన్ఆర్


మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా
అలుపెరగకుండా శ్రమిస్తూ అతి తక్కువ సమయంలోనే
1,23,000
పైచిలుకు పట్టభద్రుల యొక్క ఓటును నమోదు చేయించిన
వియన్ఆర్ టీం సభ్యులను
మనస్ఫూర్తిగా అభినందిస్తూ..



" ఇదే స్ఫూర్తితో మన గెలుపే లక్ష్యంగా ఎన్నికలు ముగిసేవరకు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కోరుకుంటున్నాను. "

మీ..
"అల్ఫోర్స్" డా॥ వి. నరేందర్ రెడ్డి
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి


## రికార్డు స్థాయిలో ఎన్‌రోల్‌మెంట్స్ చేపించిన అల్ఫోర్స్ అధినేత

- గ్రాడ్యుయేట్ స్థానంపై స్పెషల్ ఫోకస్
- నాలుగు ఉమ్మడి జిల్లాలపైనా పట్టుసాధిస్తున్న నరేందర్ రెడ్డి
- విద్యార్థులు, ఉపాధ్యాయులే ఆయనకు బలం
- మద్దతుగా నిలుస్తున్న లాయర్లు, డాక్టర్లు
- జిల్లాలను చుట్టి వస్తున్న నరేంద్రుడు
- పట్టభద్రుల మద్దతు కోరుతూ.. ముందుకు సాగుతూ..

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

ఎమ్మెల్సీ ఎన్నికలను టార్గెట్ చేసుకుని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి కదన రంగంలో దూసుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వీఎన్ఆర్.. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే పలువురు పోటీలో ఉన్నప్పటికీ వారందరినీ దాటుకొని ప్రచారంలో నరేంద్రుడు ముందున్నారు. నిత్యం విద్యావంతులను కలుస్తున్నారు. మార్నింగ్ వాక్ చేస్తూ అందరినీ ప్రసన్నం చేసుకుంటున్నారు. అటు.. కాలేజీల్లోనూ విద్యార్థులను కలుస్తున్నారు. బైక్ ర్యాలీలు చేపడుతున్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే చేసే అభివృద్ధిని వారికి వివరిస్తున్నారు. దీంతో వీఎన్ఆర్ మాటలకు ఫిదా అవుతున్న విద్యావంతులు, విద్యార్థులు అందరూ కూడా ఆయనకు ముక్తకంఠంతో మద్దతు పలుకుతున్నారు. ఎన్నికలు రావడమే తరువాయి ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అన్న చందంగా రోజురోజుకు మద్దతు పెరుగుతోంది.

### డాక్టర్లు, లాయర్ల సహకారం

నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజారెడ్డి కరీంనగర్ లో పేరొందిన వైద్యురాలు కావడంతో వైద్య వర్గాల నుంచి తమకు సహకారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దశాబ్దాలుగా కరీంనగర్ లో వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ వనజారెడ్డి తనకున్న పరిచయాలు, సన్నిహితులు, సిబ్బందీ సహకారం కూడా రాబట్టుకోవచ్చని ఆశిస్తున్నారు. అలాగే.. జిల్లాల వారీగా లాయర్లను సైతం కలుస్తున్నారు. వారి మద్దతు కోరుతుండగా.. అందరూ సపోర్టుగా నిలుస్తున్నారు. వారి డిమాండ్లను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.



### లక్షకు పైగా ఎన్‌రోల్‌మెంట్.. ప్రచారంలో సూపర్..

ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న వీఎన్ఆర్ ఇటీవల కొత్త విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌లోనూ తన సత్తా చాటారు. 1,23,000 ఓట్లను ఎన్‌రోల్ చేయించి రికార్డు సృష్టించారు. వీటిని చూస్తుంటేనే అర్థం చేసుకోవచ్చు నరేంద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల రేసులో ఏ స్థాయిలో దూసుకుపోతున్నారో. ఎంతో స్ఫూర్తితో ముందుకు సాగుతున్న వీఎన్ఆర్‌కు విద్యార్థులు సైతం అండగా నిలిచారు. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ జిల్లాల పట్టభద్రులను ప్రసన్నం చేసుకుంటుండగా.. పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నా.. సమావేశాలు నిర్వహిస్తున్నా పెద్ద ఎత్తున వస్తున్నారు. ప్రచారంలో తనకంటూ ప్రత్యేకతను చాటుతున్నారు. ఎక్కడా తగ్గకుండా నాలుగు ఉమ్మడి జిల్లాలను చుట్టి వస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు మద్దతు కూడగట్టారు. చాలా మంది విద్యార్థులు ఆయన వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు. అలాగే.. విద్యార్థి సంఘాలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలుకుతున్నాయి.


తెలంగాణ క్యాపిటల్
సోమవారం
11.11.2024

# తెలంగాణ క్యాపిటల్

2 సోమవారం 11.11.2024








## లక్షన్నరకు పైగా ఆయన స్టూడెంట్సే..

అల్ఫోర్స్ విద్యాసంస్థల నుంచి 56 కేంద్రాలు.. 33 సంవత్సరాలు.. నాలుగు వేల మంది ఉపాధ్యాయులు.. లక్షన్నరకు పైగా విద్యార్థులు ఉన్నారు. ఈ గణాంకాలు చూస్తే చాలు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి సామర్థ్యాన్ని చాటిచెప్పొచ్చు. 1991లో కరీంనగర్ జిల్లాకేంద్రంలో విద్యారంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగిన నరేందర్ రెడ్డి అనతికాలంలోనే కార్పొరేట్ స్థాయికి చేరుకున్నారు. సాధారణంగా విద్యాసంస్థల నిర్వాహకుల పట్ల ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తారనే ప్రచారంతో ప్రజల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవడం సహజం. అయితే.. నరేందర్ రెడ్డి పట్ల మాత్రం అందుకు భిన్నమనే చెప్పవచ్చు. పేదలు, మధ్య తరగతి తల్లిదండ్రుల పట్ల ఆయన చూపే ఉదారతే అల్ఫోర్స్ విద్యాసంస్థలకు శ్రీరామ రక్షగా నిలుస్తోందంటే అతిశయోక్తి కాదు. పైరవీలు, సిఫార్సులు లేకుండా తన వద్దకు నేరుగా వచ్చే వారికి కూడా తనవంతు సాయం అందజేస్తూ విద్యారంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్న నరేందర్ రెడ్డికి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తిరుగులేకుండా పోయింది.

## రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు..

కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ సహా పలు జిల్లాలు, హైదరాబాద్ లో కూడా తన విద్యాసంస్థలను విస్తరిస్తూ వెడుతున్న నరేందర్ రెడ్డి ఆంధ్రా కార్పొరేట్ విద్యాసంస్థలకు చెక్ పెట్టే స్థాయికి చేరుకున్నారు. పైకి చూడటానికి సౌమ్యంగా కనిపించినా పిల్లల చదువుల విషయంలో మాత్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తారనే పేరున్నది. ఈ కారణంగానే అనతికాలంలోనే అల్ఫోర్స్ విద్యాసంస్థల పేరు తెలియని వారు అరుదు అనేలా ఎదిగారు. వివాదాలకు దూరంగా.. విద్యాసంస్థల నిర్వహణలో నరేందర్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరించడం వల్లే అల్ఫోర్స్ విద్యాసంస్థల నుంచి ప్రతీయేటా అత్యుత్తమ ఫలితాలతో పాటు ఇంజనీరింగ్, మెడిసిన్ పోటీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు రాబట్టగలుగుతున్నారనే పేరున్నది. ఈ కారణంగానే తల్లిదండ్రులు కూడా పిల్లలను హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు పంపించి వ్యయప్రయాసలకు లోనయ్యే బదులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చేర్పించడమే ఉత్తమమని భావిస్తారు. ఇవన్నీ కూడా నరేందర్ రెడ్డి వ్యక్తిత్వం పట్ల ప్రజల్లో మరింత సానుకూలతను పెంచడానికి దోహదపడుతుందని చెప్పక తప్పదు




## 2018లోనే రాజకీయ అరంగేట్రం

2018 సంవత్సరంలో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసిన నరేందర్ రెడ్డి అట్టహాసంగా గాంధీభవన్ లో చేరిన తర్వాత కరీంనగర్ లోనూ భారీ ప్రదర్శన చేపట్టారు. ఆ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు ఖాయమని హామీ లభించడంతో నరేందర్ రెడ్డి అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా పొన్నం ప్రభాకరే పోటీలో నిలువాల్సి రావడంతో నరేందర్ రెడ్డి తప్పుకున్నా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. రాజకీయ పార్టీలన్నింటితోనూ నరేందర్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ బరిలో నిలువాలని యోచిస్తున్నారు. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో తనకున్న విస్తృత పరిచయాల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో నిలిస్తే సానుకూల ఫలితం రాబట్టవచ్చనే అంచనాతో నరేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## పూర్వ విద్యార్థులే బలం

1991 నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాల పాటు లక్షన్నరకు పైగా విద్యార్థులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి ప్రస్తుతం ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. 90 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉండటం సహజమైనందున పూర్వ విద్యార్థులందరూ కూడా తనకు మద్దతునిస్తారనే విశ్వాసాన్ని నరేందర్ రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్న ఉపాధ్యాయులు, సిబ్బంది అండగా నిలిచే అవకాశం ఉన్నందున అన్ని ప్రాంతాల నుంచి తనకు మద్దతు లభించడం సులభమని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల వారీగా ఉపాధ్యాయులు, తన సన్నిహితులతో సమావేశాలు జరుపుతూ వస్తున్న నరేందర్ రెడ్డి తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలత వ్యక్తమైన తర్వాతనే పోటీకి సిద్ధపడ్డారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం దక్కితే ఆ పార్టీ పరంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల సహకారంతో మరింత మద్దతు లభించే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రెడ్డి సామాజికవర్గానికి మొదటి నుంచి తనవంతుగా సహాయసహకారాలు అందిస్తుండటం కూడా కలిసి వచ్చే అంశంగా నరేందర్ రెడ్డి భావిస్తున్నారు.



## లక్షకు పైగా ఎన్‌రోల్‌మెంట్.. ప్రచారంలో సూపర్..

ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న వీఎన్ఆర్ ఇటీవల కొత్త విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌లోనూ తన సత్తా చాటారు. 1,23,000 ఓట్లను ఎన్‌రోల్ చేయించి రికార్డు సృష్టించారు. వీటిని చూస్తుంటేనే అర్థం చేసుకోవచ్చు నరేంద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల రేసులో ఏ స్థాయిలో దూసుకుపోతున్నారో. ఎంతో స్ఫూర్తితో ముందుకు సాగుతున్న వీఎన్ఆర్‌కు విద్యార్థులు సైతం అండగా నిలిచారు. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ జిల్లాల పట్టభద్రులను ప్రసన్నం చేసుకుంటుండగా.. పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నా.. సమావేశాలు నిర్వహిస్తున్నా పెద్ద ఎత్తున వస్తున్నారు. ప్రచారంలో తనకంటూ ప్రత్యేకతను చాటుతున్నారు. ఎక్కడా తగ్గకుండా నాలుగు ఉమ్మడి జిల్లాలను చుట్టి వస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు మద్దతు కూడగట్టారు. చాలా మంది విద్యార్థులు ఆయన వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు. అలాగే.. విద్యార్థి సంఘాలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలుకుతున్నాయి.










# ప్రచారంలో దూసుకెళ్తున్న వీఎన్ఆర్



